ప్రజా సమస్యల పరిష్కారం కోసమే 'జగనన్న సురక్ష'

క్లుప్తంగా

అరుణాచలం బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నూజివీడు: ఆర్టీసీ నూజివీడు డిపో నుంచి అరుణాచలానికి భక్తులతో వెళుతున్న రెండు సూపర్ లగ్జరీ సర్వీసులను శనివారం రాత్రి ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు ప్రారంభించారు. ఆర్టీసీ రూ.2,600 ప్రత్యేక ప్యాకేజీతో ప్రయాణికుల కోసం ఒక బస్సును ఏర్పాటు చేయగా, ప్రజల నుంచి ఆదరణ లభించి రెండో బస్సు సైతం నిండిపోయింది. రెండు బస్సుల్లో కలిపి 70మంది భక్తులు అరుణాచలం బయల్దేరారు. మార్గమధ్యంలో శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్‌లను దర్శించుకోవచ్చు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఆర్టీసీ డిపో మేనేజర్ సీహెచ్ సూర్యపవన్‌కుమార్ పాల్గొన్నారు.

బలివే రామలింగేశ్వరుని భూమి కౌలుకు వేలం

ముసునూరు: ప్రసిద్ధ బలివే రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన బలివేలోని భూమికి కౌలు రూ.1,10,000 పలికినట్లు ఆలయ ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. దేవస్థానానికి చెందిన బలివేలోని రీ సర్వే నంబరు 118లో 8.78 సెంట్ల భూమిలో మూడేళ్ల పాటు కౌలుకు పంటలు పండించుకునే నిమిత్తం శనివారం వేలం నిర్వహించారు. ఏడాదికి రూ.1,10,000 చొప్పున కౌలు చెల్లించుటకు పిల్లి గంగాధరరావు పాడుకున్నట్లు ఈఓ తెలిపారు. సర్పంచ్ రావు ప్రవీణసుధాకర్, ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పదవీ విరమణ అభినందనలు

ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపీఎస్‌లో పదవీ విరమణ పొందిన వివిధ హోదాలు కలిగిన 28 మంది ఉద్యోగుల దంపతులకు ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ పి.నవీన్ గౌతమ్ ఆత్మీయ అభినందనలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం సాంఘిక, సామాజిక, సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కుటుంబ సభ్యులతో గడపాలన్నారు.

కె.తాడేపల్లి సొసైటీకి ఉత్తమ అవార్డు



కె.తాడేపల్లి(విజయవాడరూరల్): కొత్తూరు తాడేపల్లి వ్యవసాయ ప్రాథమిక సహకార సొసైటీకి ఉత్తమ అవార్డు లభించింది. వ్యవసాయ అవసరాలకు గాను రైతులకు అందజేసిన రుణాలను నూరుశాతం రికవరీ చేసినందుకు ఉత్తమ అవార్డు లభించిందని సొసైటీ సెక్రటరీ సుబ్బరాజు తెలిపారు. ఉత్తమ అవార్డు కింద ప్రశంసాపత్రాన్ని సొసైటీ చైర్మన్ ఎల్.పుండరీక వర్మకు సూపర్‌వైజర్ నాగరాజు శనివారం అందజేశారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి

ముసునూరు: రమణక్కపేట గ్రామ అభివృద్ధిపై ప్రతిపక్ష నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు రంగు సత్యనారాయణ అధ్యక్షతన ముసునూరులో శనివారం సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్, పార్టీ నాయకుడు రంగు కరంచంద్ గాంధీ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల, మత, వర్గ, వర్ణ, పార్టీ భేదం లేకుండా గ్రామంలో జరిగిన అభివృద్ధిని లెక్కలతో సహా వివరిస్తామని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి ఏ మిటో ఆ పార్టీ నాయకులు వివరించగలిగితే చర్చకు రావాలన్నారు. గ్రామ అభివృద్ధిపై టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సారథ్యంలో గ్రామంలో జరిగిన సమగ్ర అభివృద్ధిని, భవిష్యత్‌లో చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు నామముల లక్ష్మయ్య, నాయకులు వెంకట్రావు, శ్రీనివాస్, మోహనరావు, రవి, రమేష్, సర్వేశ్వరరావు, నాగాచారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రక్షణనిధి

కొత్తపల్లి(గంపలగూడెం): ప్రజలు ఎవరూ ఎలాంటి సమస్యలతో బాధపడకూడదని, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకోసం జగనన్న సురక్షక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. గంపలగూడెం మండలం కొత్తపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ ఆశయాన్ని నేరవేర్చేలా అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పనిచేయాలన్నారు. అనంతరం గ్రామంలో ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్ల పంపిణీని ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీడీఓ పిచ్చిరెడ్డి, ఎంపీపీ శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, వైకుంఠం, చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల గడప వద్దకు ప్రభుత్వ పాలన

నూజివీడు: ప్రజల గడప వద్దకు ప్రభుత్వమే వచ్చి వారి సమస్యలను పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని అన్నవరం శివారు వెంకటాద్రిపురంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తూనే ఇంకా ప్రజలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలంటూ అధికారులను గడప గడపకూ పంపిస్తున్నారన్నారు. ఇలాంటి పాలన దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేసే సత్తా ఒక్క జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే ఉందని, చంద్రబాబుకు మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్యని ధ్వజమెత్తారు. జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణంరాజు, ఎంపీపీ శిరీష, సర్పంచ్ శ్రీలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ ఎస్ రామ్మోహన్‌రావు, తహసీల్దార్ యల్లారావు, ఎంపీడీఓ వీఏ విజయ్‌కుమార్, పల్లె రవీంద్రరెడ్డి, ఆంజనేయులు, ఐసీడీఎస్ సీడీపీఓ నూరాణి, ఏఓ చాముండేశ్వరి పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న అర్జీలు పరిష్కారం

తిరువూరు: జగనన్న సురక్ష కార్యక్రమంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అర్జీలు సైతం పరిష్కారమవుతున్నాయని తిరువూరు ఆర్డీఓ ప్రసన్నలక్ష్మి అన్నారు. స్థానిక 1వ సచివాలయ పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువపత్రాలను అందజేశారు. వైస్ చైర్‌పర్సన్లు వెలుగోటి విజయలక్ష్మి, వెంకటేశ్వరి, ఇన్‌చార్జి కమిషనర్ అబ్దుల్ రషీద్, హౌసింగ్ డీఈ భాస్కరరాజు పాల్గొన్నారు.



గంపలగూడెం మండలం కొత్తపల్లిలో 'జగనన్న సురక్ష'లో మంజూరైన సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



నూజివీడు మండలం వెంకటాద్రిపురంలో సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

723 దరఖాస్తుల పరిష్కారం

గంపలగూడెం: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శనివారం గంపలగూడెంలో 723 దరఖాస్తులను పరిష్కరించినట్లు మండల ప్రత్యేక అధికారి నాగరాజు తెలిపారు. గంపలగూడెం సచివాలయం-1 పరిధిలో జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహించారు. సంబంధిత దరఖాస్తులకు చెందిన ధ్రువీకరణ పత్రాలను అందజేశామన్నారు. సర్పంచ్ కోటపుల్లమ్మ, ఈఓపీఆర్డీ డి.బాబురావు, ఈఓ జి. శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నరసింహరావు, కృష్ణారెడ్డి, వంశీ, చంద్రశేఖర్, అచ్చయ్య పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

అర్హులందరికీ ప్రభుత్వ సేవలు

తుమ్మలపాలెం(ఇబ్రహీంపట్నం): అర్హులందరికీ ప్రభుత్వ సేవలు అందించడంతో పాటు వాటికి అవసరమైన ధృవపత్రాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని జేసీ పి.సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని తుమ్మలపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్నతో కలసి ఆయన శనివారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీడీఓ రామకృష్ణ నాయక్, తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ వెంకటరమణ పాల్గొన్నారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నం సచివాలయం-1 పరిధిలో జరిగిన కార్యక్రమంలో డ్వామా పీడీ జె.సునీత పాల్గొన్నారు. గుంటుపల్లిలో ఎంపీపీ పాలడుగు జోత్స్న ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి(నూజివీడు): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని, రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఆగిరిపల్లి మండలంలోని చిన్నాగిరిపల్లిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులకు అవసరమైన పలు రకాల సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు. ప్రత్యేకాధికారి వెంకటరత్నం, జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, ఎంపీపీ నూష ఇస్సాకు, సర్పంచ్ రమాదేవి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నరసింహారావు, తహసీల్దార్ ఉదయభాస్కర్, ఎంపీడీఓ శంకర్‌రావు పాల్గొన్నారు.

ఏ.కొండూరులో..

ఏ.కొండూరు: జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు భూక్యగని యా అన్నారు. మండలంలోని రామచంద్రాపురం, ఏ.కొండూరు గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ఎంపీపీ శివారెడ్డి, సర్పంచ్‌లు సీతయ్య, రజిని, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్డీ రాధిక పాల్గొన్నారు.

పథకాలు అర్హులందరికీ అందాలి

పైడూరుపాడు(విజయవాడరూరల్): అర్హత గల ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని విజయవాడ సబ్‌కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. మండలంలోని పైడూరుపాడులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శనివారం సబ్‌కలెక్టర్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. సర్పంచ్ వి.సీతారామయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కల్పన, ప్రత్యేకాధికారి సలీమ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ డాక్టర్ బి.రవికిషోర్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. అనంతరం రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విష్ణు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి రుక్మానందయ్య దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి, ఎంపీపీ దేవి ప్రవణ్య, సర్పంచ్ రాణీ, తహసీల్దార్ పాల్ పాల్గొన్నారు.

జి.కొండూరులో..

జి.కొండూరు: గడ్డమణుగు పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావు, సచివాలయాల మండల కన్వీనర్ కాజా బ్రహ్మయ్యతో కలిసి ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. గడ్డమణుగులో ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ అనురాధ, వెంకటాపురంలో తహసీల్దార్ రోహిణీదేవి పర్యవేక్షించారు. సర్పంచ్ రవీంద్రకుమార్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సత్వర సేవలు

చింతలపాడు(తిరువూరురూరల్): గ్రామస్థాయిలో మరింత సత్వర సేవలందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే కే రక్షణనిధి అన్నారు. మండలంలోని చింతలపాడులో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం తహసీల్దారు సురేష్‌బాబు, సచివాలయ సిబ్బంది వివిధ ధ్రువపత్రాలను లబిధదారులకు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఆంజనేయపురంలో...

మండలంలోని ఆంజనేయపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విజయభారతి, సర్పంచ్ కుటుంబరావు, ఎంపీడీఓ నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ సీతారామయ్య పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ రక్షణ.. జగనన్న సురక్ష

వెల్వడం(మైలవరం): ప్రతి ఇంటికీ రక్షణ జగనన్న సురక్ష కార్యక్రమం అని మైలవరం ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి తెలిపారు. మైలవరం మండలం వెల్వడంలో సర్పంచ్ ధర్మరాజు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికే..



చంద్రుపట్లలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ వనజాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు

చంద్రుపట్ల (విస్సన్నపేట): ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందని పేదల కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం అని ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అన్నారు. మండలంలోని చంద్రుపట్ల, కలగర గ్రామ సచివాలయాల వద్ద శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, చంద్రుపట్ల సర్పంచ్ బి.బాలకొండయ్య, లంబాడీ తండా సర్పంచ్ దారావతు బోడి, కలగర సర్పంచ్ రమ, మండల ప్రత్యేకాధికారి నాగరాజు, ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



తిరువూరులో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ, చైర్‌పర్సన్



పైడూరుపాడులో సర్టిఫికెట్లు అందజేస్తున్న సబ్‌కలెక్టర్ అదితి సింగ్



రెడ్డిగూడెంలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ప్రత్యేకాధికారి రుక్మానందయ్య



వెల్వడంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ ప్రసన్నరాణిస్వామి, ఎంపీడీఓ లక్ష్మీకుమారి



గడ్డమణుగులో ధ్రువీకరణపత్రం అందజేస్తున్న నాయకులు, అధికారులు

ఘనంగా వైద్యుల దినోత్సవం

తిరువూరు: అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని తిరువూరులో లయన్స్‌క్లబ్, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు వైద్యనిపుణులను ఆయా క్లబ్బుల నిర్వాహకులు సన్మానించారు. చార్టర్డ్ ఎకౌంటెంట్స్ దినోత్సవ సందర్భంగా వాసవీ క్లబ్ నిర్వాహకులు పలువురు సీఏలను సత్కరించారు. అమరావతి ఆస్పత్రిలో వైద్యుల దినోత్సవంలో భాగంగా కేక్ కట్ చేసి సిబ్బందికి మిఠాయిలు పంచారు.

డాక్టర్‌కు సత్కారం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): డాక్టర్స్ డే సందర్భంగా కొండపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రావ్య పూర్ణిమను స్థానిక టాలెంట్ హైస్కూల్ యాజమాన్యం శనివారం ఘనంగా సత్కరించారు. కరస్పాండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

పెనుగొలనులో..

పెనుగొలను(గంపలగూడెం): గంపలగూడెం మండలం పెనుగొలనులో శనివారం షిరిడీ సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి స్వాతంత్ర్య, సమరయోధులు బిదాన్‌చంద్రరాయ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

డాక్టర్ల సేవలు మరువలేనివి

మైలవరం: డాక్టర్ల సేవలు మరువలేనివని, కరోనా కష్ట కాలంలో కూడా రోగులకు సేవలందించిన ఘనత వారిదే అని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. మైలవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆజాద్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

విస్సన్నపేట: డాక్టర్స్‌డే సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గురు డాక్టర్లను శనివారం సన్మానించారు. సీనియర్ వైద్యులు బి.రామిరెడ్డి, జీవీఆర్ హాస్పిటల్ వైద్యులు కె శ్రీనివాసరావు, వి స్వాతిని సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు, సెక్రటరీ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం పెంచుకోవాలి

ఊటుకూరు(గంపలగూడెం): ప్రజలు సేవా దృక్పథం పెంచుకుని తోటి వారికి సహాయపడాలని అంతర్జాతీయ వాసవీ క్లబ్ ఉపాధ్యక్షురాలు గోళ్ల వరలక్ష్మి అన్నారు. గంపలగూడెం మండలం ఊటుకూరులో వాసవీ, వనిత, కన్యక క్లబ్బుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన డాన్-టు-డస్క్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వాసవీ కుటుంబ సభ్యులు ఎవరైనా ఆపదలో ఉంటే అందరూ అండగా నిలవాలన్నారు. అంతర్జాతీయ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ దోసు లక్ష్మీ, రీజియన్ చైర్మన్ రోజారాణీ మాట్లాడారు. పేదలు, వికలాంగులకు దుప్పట్లు, మహిళలకు చీరలు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. జోన్ చైర్మన్ కాజా శ్రీనివాసరావు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

గంజాయి ప్యాకెట్లతో ఉన్న ఇద్దరు యువకుల అరెస్టు

విస్సన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గంజాయి ప్యాకెట్లతో ఉన్న ఇద్దరు యువకులను శనివారం అరెస్టు చేసినట్లు ఏసీపీ రమేష్ తెలిపారు. పోలీస్ జీపులో సీఐ ఆర్ భీమరాజు, ఎస్ఐ సత్యనారాయణ సిబ్బంది ఏ కొండూరు రోడ్డులో వెళుతుండగా ఇద్దరు యువకులు ప్రభుత్వ కళాశాల సమీపంలో స్కూటర్‌పై వస్తూ పోలీస్ జీపు చూసి స్కూటర్ వెనక్కి తిప్పి పారిపోయే ప్రయత్నం చేయబోగా పోలీసులు వారిని పట్టుకున్నారన్నారు. వారి వద్ద ఒక్కొక్క గంజాయి ప్యాకెట్ కలిగి ఉండటంతో వారిని అదుపులోకి తీసుకుని సీఐ భీమరాజు విచారించగా రెడ్డిగూడెం మండలం ముచ్చెనపల్లికి గ్రామానికి చెందిన గంటా జీవన్, గుణదలకు చెందిన నరిసింశెట్టి సాయికుమార్ అని తేలిందన్నారు. వీరిద్దర్నీ అరెస్టు చేసి, వారివద్ద నుంచి 2,200 గ్రాముల గంజాయి ప్యాకెట్లు, ఒక స్కూటీ స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. తదుపరి విచారణలో గంటా జీవన్ అతని స్నేహితులు ప్రశాంత్, ఈశ్వర్‌తో కలసి గత నెల 26వ తేదీన విస్సన్నపేట రాజీవ్‌కాలనీలో ఒక పల్సర్ బైక్, రెడ్డిగూడెం మండలం కూనపురాజుపర్వలో ఒక పల్సర్ బైక్ దొంగిలించినట్లు తెలిసిందన్నారు. పరారీలో ఉన్న ప్రశాంత్, ఈశ్వర్ ఆ బైక్‌లు వాడుతున్నారని తేలిందన్నారు. వీరిని త్వరలో పట్టుకుంటామని ఏసీపీ పేర్కొన్నారు. సీఐ, ఎస్ఐ, స్టేషన్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన

వినగడప(గంపలగూడెం): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడచిన నాలుగు సంవత్సరాలుగా పరిపాలన సాగిస్తున్నారని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. గంపలగూడెం మండలం వినగడపలో రెండో రోజు శనివారం ఎస్సీ, బీసీ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రజలకు అందిన సంక్షేమాన్ని వివరించి ముద్రించిన బ్రోచర్లు పంపిణీ చేశారు. ఎంపీపీ శ్రీలక్ష్మి, అచ్చంపేరం టాళ్ళమ్మ దేవస్థానం చైర్మన్ నాగమల్లేశ్వరరావు, సొసైటీ చైర్మన్‌ఆంజనేయులు, సర్పంచ్ ఉమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు పద్మ, తిరువూరు ఏఎంసీ చైర్మన్ ఎస్ నాగనర్సిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ నర్సారెడ్డి, జీ చెన్నకేశవరెడ్డి, ఆలపాటి ఉమా, నాయకులు శ్రీను, కోటిబాబు, పద్మారెడ్డి, ధనికొండ నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ దాసు, ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

85 శాతం పింఛన్ల పంపిణీ

గంపలగూడెం: సామాజిక పింఛన్ల పంపిణీ శనివారం మండలంలో 85 శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. మండలంలో 11,131 మందికి పంపిణీ చేసేందుకు రూ. 3.07కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు.

ముసునూరు: అర్హులందరికీ వైఎస్సార్ పింఛన్ కానుక పథకం పేదలకు మేలు చేస్తుందని ఎంపీపీ ఆర్ కృష్ణకుమారి సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ వలంటీర్లు ఒక పక్క జగనన్న సురక్ష సర్వేలు చేస్తూనే, మరో పక్క పింఛన్ల పంపిణీని శనివారం వేగంగా పూర్తి చేశారు. మండలంలో 6,604 పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీఓ రాణి తెలిపారు.

పెన్షన్ల పంపిణీ

తిరువూరు: వైఎస్సార్ పెన్షన్ కానుక కింద మండలంలో శనివారం 80శాతం పెన్షన్ల పంపిణీ చేశారు. తిరువూరు నగరపంచాయతీ పరిధిలోని 10 వార్డులలో 70శాతం పెన్షనర్లకు వలంటీర్లు సొమ్ము అందజేయగా, మండలంలోని 17 సచివాలయాల పరిధిలో 79 శాతం పెన్షన్లు పంపిణీ చేశారు.

రూ.10వేలు పింఛన్ అందజేత

జి.కొండూరు: జి.కొండూరుకు చెందిన డయాలసిస్ పేషెంట్ రేటినేని శ్రీనివాసరావుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నూతనంగా మంజూరైన రూ.10వేల పింఛన్‌ను ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, సర్పంచ్ అరుణ శనివారం అందజేశారు. గ్రామ వలంటీరు శ్రీలత పాల్గొన్నారు

సంక్షిప్త వార్తలు

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేద్దాం

చాట్రాయి: ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మండల ప్రత్యేక అధికారి కె.నెహ్రూ బాబు తెలిపారు. శనివారం మండలంలోని చనుబండ సచివాలయం-1లో ఈ నెల 4న నిర్వహించే జగనన్న సురక్ష శిబిరంపై సిబ్బందితో ని ర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీఓ దుర్గా ప్రసాదు, ఈఓపీఆర్డీ నాగరాజు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం

చాట్రాయి: మాదక ద్రవ్యాలను నిర్మూలనకు యువత నడుము బిగించాలని నూజివీడు సీఐ అంకబాబు తెలిపారు. శనివారం మండలంలోని వికాస్ కాలేజీలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాలేజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, ఎస్సై కె ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

మైలవరం: మైలవరం తారకరామానగర్‌లో నివాసం ఉంటున్న రహమతుల్లా కుమారుడు సమీర్ గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో రెండో సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి సమీర్‌కు కంప్యూటర్ కోర్స్‌కు అవసరమైన రూ. 40వేల విలువ చేసే ల్యాప్‌టాప్‌ను దాత మీరావలి (ప్రవాసాంధ్రుడు) శనివారం అందజేశారు.

మొక్కలు నాటి సంరక్షిస్తేనే పర్యావరణానికి మేలు

నూజివీడు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించినప్పుడే పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని వెంకటాద్రిపురంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రతాప్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు, ఎంపీడీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు, జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణంరాజు, ఎంపీపీ శిరీష, సర్పంచ్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సభల షెడ్యూలు విడుదల

ముసునూరు: జగనన్న సురక్ష పథకం అమలుకు మండల వ్యాప్తంగా గ్రామ స్థాయి క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు కార్యక్రమ ప్రత్యేకాధికారి, నూజివీడు సబ్ కలెక్టర్ అదర్శ్ రాజేంద్రన్, ఎంపీడీఓ జి.రాణి తెలిపారు. జగనన్న సురక్ష శిబిరాల షెడ్యూలును శనివారం పత్రికలకు విడుదల చేశారు.

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

గానుగపాడు(తిరువూరురూరల్): మండలంలోని గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పుస్తకాలను వితరణగా ఇచ్చారు. 'చదవడం మాకిష్టం' కార్యక్రమంలో భాగంగా రూ.5 వేల విలువజేసే పాఠశాల విద్యార్థులకు ఉపకరించే పుస్తకాలను హెచ్ఎం ఆదిలక్ష్మికి జేవీవీ సభ్యుల ప్రోత్సాహంతో దాతలు నాగేశ్వరరావు, అశోక్‌కుమార్ అందజేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఎర్రమాడు(తిరువూరురూరల్): ఇటీవల జరిగిన బదిలీలలో ఎర్రమాడు ఎంపీయూపీ స్కూలు నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఎనిమిది సంవత్సరాలుగా పాఠశాలలో విద్యాభివృద్ధికి హెచ్ఎం ఎం.హరికృష్ణ, ఉపాధ్యాయులు విజయకుమార్, జ్యోతి కృషిచేశారని సర్పంచ్ బొర్రా మాధవి అభినందించారు. పంచాయతీ కార్యదర్శి రంగారావు, సచివాలయ కార్యదర్శి కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు మోహనరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

నూజివీడు: మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం విద్యార్థులకు దంత వైద్య శిబిరంను నిర్వహించారు. పట్టణానికి చెందిన శ్రీ భాను స్మైల్ దంత వైద్యశాల వైద్యులు దేవిశెట్టి దినేష్‌బాబు, కుమారి ఆరు నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు దంత పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం పొట్లూరి రాధికారాణి, పీడీ పీ రవీంద్ర పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

మైలవరం: సమాజంలో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జన్నవరపు నాగిరెడ్డి తెలిపారు. నేషనల్ డాక్టర్స్ డే పురస్కరించుకుని స్వర పాలిక్లినిక్ ఆధ్వర్యంలో మైలవరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు సీహెచ్ రత్నకాంత్, రోషిణి, నాగమల్లేశ్వరరావు, వెంకట్రావు రోగులను పరీక్షించారు. స్వర పాలిక్లినిక్ కో-ఆర్డినేటర్ సీహెచ్ వీరాస్వామి పాల్గొన్నారు.